# M.A.L.D. GOVT. DEGREE & PG COLLEGE,

## GADWAL – 509125,

### Jogulamba Gadwal Dist., Telangana State

NAAC Re-accredited with "B++" Grade, Affiliated to Palamuru Universityy

# మన ఊరు-మన చరిత్ర

**MY VILLAGE :** మదనపల్లి **MANDAL :** గద్వాల్ **DISTRICT :** జోగులాంబ గద్వాల్

## STUDENT STUDY PROJECT 2022-23

**SUBMITTED**

**TO**

**TELANGANA SAHITYA ACADEMY, HYDERABAD**

&

**COMMISSIONER OF COLLEGIATE EDUCATION, HYDERABAD**

**SUBMITTED BY:**

| S.No | Name of the Student | Roll No: | Group |
|---|---|---|---|
| 1. | రేణుక | 20033024447012 | BSC. MZC |
| 2. | నిర్మల | 20033024448074 | BSC MPCS |
| 3. | సంగీత | 20033024447016 | BSC. MZC |
| 4. | G. శివాన్ | 20033024129583 | B.A (HEP) |
| | | | |

SUPERVISOR
N. Harinath :

Sri. J. Bikya Naik :

(College Coordinator)

Sri. M H Nagabhushanam

(Dist Coordinator)

Principal

Dr.D. Sreepathi Naidu, M.A, B.Ed, Ph.D.,

# సేంద్రీయ-వ్యవసాయం

గ్రామం : ముదనపల్లె

జిల్లా : జోగులాంబ గద్వాల్

విద్యార్థినిలు

1) రేణుక
2) శ్రీనువాస్
3) సంగీత
4) శ్యామల

## ఆర్థిక అంశాలు :

అప్పటి కాలం భారత ప్రజలు నీరు, సౌకర్యం లేకుండా ఉండటం కారణంగా వర్షాల పైనే ఆధారపడి జీవించేవారు. వర్షాకాలం మాత్రమే పంటలు పండించేవారు. అప్పుడు పంటలు ఎక్కువగా జొన్నలు, సజ్జలు, వేరుశనగ (పల్లీలు), ఉలవలు, మినుములు, పెసలు, ఎక్కువగా ~~ఈ~~ పంటలు పండించేవారు. మరియు వాటిపైననే ఉండేవారు. కానీ, కాలానుగుణంగా మార్పులు రావడం వల్ల నీరు, సంపూర్ణంగా లభించడం ద్వారా చాలా మార్పులు లభించాయి. అలాగే కరెంట్ సౌకర్యం కూడా ఉండడం వల్ల బోరు బావులు, చెరువులు, వంటి యంత్రాలు ద్వారా కూడా వ్యవసాయంలో చాలా అభివృద్ధి చెందింది. అని చెప్పవచ్చు. అప్పటి నుండి పంటలలో చాలా మార్పు అనేది వచ్చింది. అలాగే రైతుల యొక్క ఆలోచనలలో కూడా చాలా మార్పు వచ్చింది. మన దేశం చాలా అభివృద్ధి చెందుతూ ఉండడం వలన కూడా వ్యవసాయంలో కూడా మార్పు వచ్చిందని చెప్పవచ్చు.

## వృత్తులు :-

అనేక మంది ఎక్కువగా వ్యవసాయం పైనే ఆధారపడి ఉండేవారు. పంటలు పండించిన వాటిని సరియైన సమయంతో ఉంచడానికి ఎంతో కృషి చేసేవారు. అలాగే చేనేతలుగా ఉండడం అలాగే చెక్కడం కూడా జరిగేది. మరియు పశువుల పైన కూడా ఆధారపడే వారు. జీవనాన్ని కొనసాగించే వారు.

## విద్యుత్ * సౌకర్యం :-

అప్పటి కాలంలో విద్యుత్ సౌకర్యం కూడా అంతగా ఉండేది కాదు. కదా! అలాగే మా ఊరిలో కూడా విద్యుత్ సౌకర్యం కూడా ఉండేది కాదు. మా ఊరిలో అయితే విద్యుత్ దీపాలు కాకుండా కొవ్వొత్తిని వెలిగించుకొని ఉండేవారు. అలాగే వ్యవసాయం విషయంలో కూడా విద్యుత్ యొక్క అవసరం. అప్పట్లో అయితే మా గ్రామంలో కేవలం సంవత్సరంలో కేవలం ఒకే ఒక పంట పండించేవారు. అయితే అది

కూడా వర్షాకాలంలో పండించే పంటను మాత్రమే వేసేవారు. ఎండాకాలంలో విద్యుత్ సౌకర్యం ఉండేది కాదు కాబట్టి మోటర్లు నడిచేవి కాదు. అందువల్ల వర్షాకాలంలో మాత్రమే పంటలను పండించేవారు. అవి కూడా కొర్రలు, జొన్న సంకటి, రాగుల సంకటి వంటి ఆహార పదార్థాలను తినేవారు. అప్పట్లో కూడా అదే ఎక్కువగా ఉండేది.

### పండే పంటలు :

వ్యవసాయం అనేది అప్పటి కాలంలో అది గొప్ప వరంగా భావించేవారు. ఎందుకంటే కాలంలో చదువు ఎక్కువగా చదివేవారు కాదు. అలాగే కొర్రలు, ఇంటి పెరట్లలో ఉండే చెట్లు, పశువులు, కోళ్ళు వంటి వ్యవసాయ అను సంబంధమైన వృత్తులను ఆధారంగా చేసుకొని జీవనం సాగించేవారు. వీటిల్లో కూడా మంచి లాభాలను వారు పొందేవారు. అలాగే పశువుల వలన ఎన్నో లాభాలను కూడా పొందేవారు. కేవలం పాలు మాత్రమే కాదు. వాటి యొక్క పేడ


సమగ్ర శిక్షా అభియాన్
మండల పరిషత్
ప్రాథమిక పాఠశాల
ప్రాథమిక పాఠశాల

పాటు చుట్టూ గోపురాన్నిటం వల్ల కూడా ఎన్నో ఉప-యోగాలు ఉండేవి. అవి కూడా వ్యవసాయానికి ఎంతో ఉపయోగ పడేవి.

## పాఠశాలకు * విద్యుత్ * సౌకర్యం :

అప్పట్లో పాఠశాలకు విద్యుత్ సౌకర్యం కూడా అంతగా ఉండేవి కాదు. అలాగే కిరోసిన్ దీపాలను పెట్టుకొని చదువుకునే పరిస్థితులు మా ఊరిలో ఉండేవి. అప్పట్లో మా ఊరిలో మా గ్రామ దేవాలయం దగ్గర ఒకే ఒక్క విద్యుత్ దీపం ఉండేది. అక్కడికి వెళ్లి చదువుకునేవారు. అది కూడా ఆసక్తి ఉన్నవారు మాత్రమే వెళ్లి చదువుకునేవారు. ఆసక్తి లేనివారు కేవలం వ్యవసాయం మీదనే దృష్టి సారించి సంపాదించే వారు. అలా కొందరు చదువుపైనే దృష్టి సారించి అలాగే కొంతమంది చదువుకొని కొలువు దృష్టి పెట్టి ఉద్యోగాలు చేసేవారు. ఈ విధంగా మా గ్రామంలో ఉన్నవారందరూ కూడా జీవనం అనేది సాగించేవారు.

## పాఠశాలకు * విద్యుత్ * సౌకర్యం * వచ్చినప్పుడు :

కాల క్రమంలో విద్యుత్ సౌకర్యం కూడా కల్పించింది. N.T రామారావు పదవి కాలంలో విద్యుత్ సౌకర్యం కలిగింది పాఠశాలలు నిర్మించడం వంటివి జరిగాయి. అలాగే విద్యుత్ అభివృద్ధి అనేది జరిగింది. అలాగే విద్యలో కూడా చాలా మార్పులు అనేవి వచ్చాయి. చిన్న పిల్లలు అనే లేదా తేడా లేకుండా చదివేవారు. మా గ్రామంలో రాత్రి బడులు కూడా నిర్వహించేవారు. అప్పటి నుండి గ్రామ పెద్దలు కూడా విద్యను అభ్యసించడానికి. ఎక్కువగా ఆసక్తి చూపేవారు. కాని ఇప్పటి కాలంలో అంతగా పట్టించుకోవడం లేదు. కాని వాళ్ళ పిల్లలను చదివించాలని వారిలో తపన అనేది పెరుగుదల చాలా ఆనందించాల్సిన విషయంగా భావించవచ్చు.

ఇలా ఈ యొక్క తెలంగాణా వచ్చిన తర్వాత ఎంతో development అనేది జరిగిందని కూడా చెప్పవచ్చు. అది కూడా కేవలం పాఠశాలల అభివృద్ధి.

పెంటలి కూడా development జరిగింది. మరియు ముఖ్యమైన భోజన పథకం అనేది అప్పటి నుండి కూడా ఇప్పటి వరకు కూడా అది ఆ-చరణాలో ఉంటూనే ఉంది. కానీ మా గ్రామంలో ఇంకా ~~పెరగాలి~~ పలు అనేగా development కాలేదు. మా ఊరిలో విద్య కేవలం 1వ తరగతి నుండి 5వ తరగతి వరకే ఉంది. అందువల్ల ఆ పై తరగతులను చదువుకోవడానికి ఎంతో ఇబ్బంది అనేది మా గ్రామ విద్యార్థులు ఆ problem ని ఎదుర్కొంటున్నారు.

గ్రామంలో వ్యాపారాలు :-

మా గ్రామంలో అయితే అప్పటి కాలంలో ముఖ్యంగా వస్తుమార్పిడి అనేది జరిగేది. అంటే ఒకరి ఇంట్లో ధాన్యాలు ఉంటే అవి వేరొకరికి ఇచ్చి వారికి కావాల్సిన ఆహార దినుసులను వారు మార్పిడి చేసుకునేవారు. ఈ విధంగా కలిసి మెలిసి ఉండేవారు.

అలాగే పాల వ్యాపారం మరియు కల్లి కిరాణం మరియు చేపల వ్యాపారాలు చేసేవారు. ఇలా జీవనం సాగిస్తూ ఉండేవారు.


గ్రామ పంచాయతి కార్యాలయం
చెట్లను పెంచండి- పర్యావరణాన్ని కాపాడండి

కానీ ఇప్పుడు కాలంలో వ్యాపారంలో చాలా అభివృద్ధి అనేది జరిగింది. అది కేవలం కలియుగానికి కాదు. అంటే ఎప్పుడో వారే అన్నట్లుగా మా గ్రామం లో పోటీ పడటం చేస్తున్నారు. అంతే కాకుండా కేవలం డబ్బుల కోసం మాత్రమే వ్యాపారాలు చేసే ఇలా నేరపు పనికి ఒడిగడుతున్నారు. ప్రజలు. ఈ విధంగా మా గ్రామ ప్రజలే కాకుండా అందరూ కూడా ఈ విధంగానే చేస్తున్నారు.

గ్రామీణ * పారిశుద్ధ * వృత్తి :

పూర్వ కాలం నాటి క్షేత్రగతులు చాలా అంటే చాలా గోలగా ఉండేవి. అప్పట్లో రోడ్లు అనేవి లేవు కాబట్టి చాలా ఇబ్బందిగా ఉండేది. వర్షాకాలంలో అయితే బురద చిత్తడిగా. అలాగే ప్రయాణం కూడా అంత సౌకర్యంగా ఉండేది కాదు. అప్పట్లో ఉన్న గ్రామ పల్లెలు కూడా అంతగా పరిశుభ్రంగా ఉండేవి కాదు. కానీ ఎందుకంటే అప్పుడు ప్రభుత్వము అంత. కాబట్టి.

కానీ ఇప్పుడు క్షేత్రగతులు చాలా అంటే చాలా మెరుగ్గా పడ్డాయి. C.C. రోడ్లు వచ్చాయి

ద్వారా ఉద్యోగాలలో ఎటువంటి గొడవలు అనేది లేకుండా పోయింది. అలాగే మా గ్రామంలో 100 days work అనేది పెట్టడం ద్వారా రోడ్ల పక్కన ఉన్న చెత్త అంతా కూడా clean గా ఉంది. అలాగే చెత్తను అంతా ఎత్తి వేయడానికి మనుషులు కూడా ఉన్నారు. ఒక విధంగా చెప్పాలంటే ఇప్పటి గ్రామ స్వరూపం కొంచెం బెటర్ అని చెప్పవచ్చు.



పూర్వ కాలం నాటి చరిత్రను తెలిసి ఉన్న మా గ్రామం గురించి తెలుసుకోవడానికి మేము అంతా గ్రామంలోని పెద్దలను అలాగే గ్రామ సర్పంచ్ and secretary గారిని కూడా కలవడం జరిగింది. వారి నుండి మేము ఆనాటి యొక్క విశేషాలను తెలుసుకోవడం జరిగింది.

→ వెలదనపల్లి గ్రామానికి ఈ పేరు మొదట చెరువు బావుల వల్ల వచ్చిందట. కాల క్రమంలో పెద్దగా అన్ని బావుల పేరు మీదుగా మదనపురం అని పేరు పెట్టడం జరిగింది. ఆ పేరు మీదుగా ఊరు బాగా అభివృద్ధి అనేది జరిగింది. అప్పటి నుండి దానిని కొనసాగించడం జరిగింది.

→ మా గ్రామంలో ఆంజనేయ స్వామి గుడి ఉంది. ఆ గుడి అప్పుడు గ్రామంలో ప్రమాదాల్లో జరిగిన ముప్పులు పడకుండడం కారణంగా ఈ గుడి యొక్క నిర్మాణం అనేది జరిగింది. అని మా గ్రామ పెద్దలు చెప్పడం జరిగింది.

కానీ ఇప్పుడు గ్రామంలో సవరమ్మ అ



భౌగోళిక * నైసర్గిక * స్వరూపం

## జల వనరులు

మా గ్రామంలో అప్పట్లో నుంచి ఇప్పటి వరకు ఒకే ఒక్క పెద్ద కాలువ ఉంది. అది కృష్ణానది నుండి వచ్చు నీరు. జూరాల ప్రాజెక్టు నుండి నీటిని విడుదల చేస్తున్నారు. ఈ కాలువ మా పక్క ఊరు అయిన గుంటిపల్లి మరియు మా గ్రామానికి మధ్యన సాగిపోతుంది. ఈ కాలువ ద్వారా ఎంతో మంచి ఉపయోగాలు ఉన్నాయి. దాని ద్వారా వ్యవసాయానికి ఎటువంటి లోటు అనేది లేకుండా పోతుంది. నీరు మాకు ఎప్పుడు కష్టపడు సమృద్ధిగా లభించడం ద్వారా పంటలు బాగా పండించుకోవచ్చు. ఈ నీరు కేవలం పంటలకే కాకుండా పాడి పశువులకు and పక్షులకు కూడా తాగడానికి ఉపయోగిస్తుంటారు. మా గ్రామంలో ఇంకో చిన్న కాలువ కూడా ఉంది. అది వాగుల నుండి నీటిని విడుదల చేస్తుంటారు. దీని ద్వారా కూడా మా గ్రామంలో కొంతమంది పంటలు పండించుకుంటున్నారు. కానీ అప్పట్లో ఈ ఒక్క చిన్న కాలువ



ఇలా బోరుబావుల విషయానికి వస్తే అప్పట్లో ఎవరిని ఎక్కువగా వేయించుకునేవారు కాదు. ఎందుకంటే డబ్బు లేదు కాబట్టి. అందువల్ల ఎక్కువగా బోరు బావులు ఉండేవి కాదు. కాని ఇప్పుడు మాత్రం చాలా ఉంది. వాటి యొక్క పొలాల వద్దనే బోరు బావులు వేయిం-చుకుంటున్నారు. కొన్ని చోట్ల నీరు సమృద్ధిగా ఉంటే మరి కొన్ని చోట్ల నీరు లేకుండా ఉంటుంది. అక్కడ బోరు బావి అనేది పడదు లేదు. ఇలా బావుల విషయానికి వస్తే అప్పటి నుండి తవ్వించిన బావులే ఎక్కువ ఇప్పటి వరకు కూడా ఉన్నాయి. కొన్ని చోట్ల మాత్రం నీరు లేక బావులు ఎండిపోయాయి.

మా గ్రామంలో అప్పటి నుండి ఇప్పటి వరకు కూడా కుంటలు and చెర్లు లాంటివి అనేవి లేవు. ఇలా మడుగు అవి ఉండవు కూడా అని చెప్పు-వచ్చు.

## వనరులు

వనరుల విషయంలో మా గ్రామం చాలా వెనుకబడి ఉంది. అది కూడా అప్పటి నుండి ఇప్పటి వరకు కూడా. ఈ విషయంలో ఎలాంటి సందేహం లేదు. అలాగే ఎలాంటి కొండ ప్రాంతాలు కూడా అప్పటి నుండి ఇప్పటి వరకు లేవు. ఈ విధంగా మా గ్రామం వనరుల విషయంలో వెనుకబడి ఉంది.

కాని భూముల విషయానికి వస్తే, మా గ్రామంలో చాలా రకాల నేలలు ఉన్నాయి. అందులో ఎర్రమట్టి నేల మరియు బురదమట్టి నేలలు. ఇంకా బంజారు నేలలు కూడా ఉన్నాయి. మా గ్రామంలో అందరూ ఏ రకానికి సంబంధించిన నేలని ఆ పంటకు మాత్రమే వాడుకునేవారు. అంటే బురదమట్టి నేలలో కేవలం వరి మాత్రమే చేసేవారు. ఇంకా ఎర్రమట్టి నేలలో మా. గ్రామంలో అందరికీ భూమి అసలు లేదు. కేవలం కొంతమందికి మాత్రమే భూమి అసలు ఉంది. కాని అప్పట్లో అందరికీ భూమి ఉండేది.

ప్రధాన ద్వారం ఎదురుగానే వస్తే, అప్పటి నుండి ఇప్పటి వరకు కూడా మా గ్రామం యొక్క విశిష్టం. అనేటి పండగల అంతే అప్పటి విధ్యాలగా ఇప్పుడు లేవు. అంతే మారిపో-యాయి. అప్పుడు గుడిసెలు ఉండేవి కానీ ఇప్పుడు మొత్తం అలా లేనేలేవు. అంతా చెరువు, ఇల్లు, పెద్ద పెద్ద భవనాలు కూడా కట్టారు.

## సామాజిక * అంశాలు :

మా గ్రామంలో అప్పటి నుండి ఇప్పటి వరకు కూడా కేవలం హిందూ మతానికి సంబంధించిన వారు మాత్రమే జీవించగలుగుతున్నారు. మా గ్రామంలో హిందూ మతానికి చెందిన చాలా రకాల కులాలు కూడా ఉన్నాయి. అందులో రెడ్డీస్, పద్మరాజ్, సాకలి వాళ్ళు కురువ మరియు, దాసరి వాళ్ళు ఉన్నారు. అలాగే ఇంకా కమ్మర వాళ్ళు మరియు వడ్రంగి వాళ్ళు, ఇలా చాలా రకాల వాళ్ళు లేకుండా ఉన్నారు అప్పటి నుండి ఇప్పటి వరకు.

అప్పట్లో మా గ్రామంలో అందరూ కలిసి మెలిసి ఒకరి సంతోషాన్ని కూడా అందరి సంతో-

-షంగా భావించేవారంట. ఒకరి ఇంటి ముందర లేక
ఇది అయితే సంబంధించిన పండుగల ఉండేవి. అయినా
కలిసి మెలిసి ఉండేవారు. ఒకరి ఇంటి విషయం
చెప్పాలంటే వారి బాధను అందరి బాధగా వారు
భావించేవారంట. అప్పట్లో ఈ యంత్ర టి.వి లు
and Smart phone అనేవి లేకుండా ఉండేవి కనుక
చాలా సంతోషంగా ఉండేవారంట. పొద్దంత సేపు
పొలం పనులు చేసి రాత్రులా అందరూ ఒక చోట
చేరి వారి యొక్క బాధలు సంతోషాలను అందరూ
ఒకరితో ఒకరు పంచుకొనేవారంట. అప్పట్లో ఈ యంత్ర
ద్వేషాలు, కోపాలు, పగలు, కుట్రలు అనేవి లేకుండా
ఉండేవి కాబట్టి చాలా బాగుండేది అని ఒక
ముసలాయన నా దగ్గర చెప్పారు. అతను బాధపడి
కూడా చెప్పుకున్నారు. ఇప్పుడంతా అందరూ చాలా
ద్వేషంతో నిండి ఉన్నారు. అది కేవలం డబ్బు కోసం
అనే అహంకారంతో నిండి ఉన్నారు. అప్పటి
లాగా ఇప్పుడు ఎవ్వరి బాధలను వారే వారి యొక్క

అధికారం వచ్చిందంటే చాలు వారి తల్లిదండ్రులను
గాలికి వదిలేస్తున్నారు. అది మగవాళ్ళైన కన్నోళ్ళ
నెట్టుకుంటున్నారు. నాకు కూడా ఇప్పటి పరిస్థితులు
మాత్రం నచ్చడం లేదు. నిజంగా చెప్పాలంటే
సమాజం ఎక్కడికో పోయిందనే చెప్పాలి. శ్రీ పాటి
బ్రహ్మం గారు గారు చెప్పినట్టే ఇప్పుడు జరుగుతుంది.
ఈ రోజులు ఇలాంటివి కూడా ఇప్పుడు వస్తుంది.
చిన్న పెద్ద తేడా లేకుండా పోయింది. చాలా మంది.
వారి తల్లిదండ్రులకు కడుపు కోతను మిగులుస్తున్నారు.
పాపం. బ్రహ్మం గారు చెప్పినట్టే లంచ రాజ్యమేలం
దట సంసారి సంకనాకిందట అనే చెప్పినట్టే
జరుగుతుంది. ఈ సమాజం గురించి చెప్పాలంటే
కూడా నాకు అసహ్యం వేస్తుంది. అంతే కాదా
ఉంది ఇక్కడి పరిస్థితులు.

ఇది చదివితే మీకైన అనిపిస్తుంటుంది.
నేను చెప్పింది నిజమే అని. ఇప్పట్లో చెడు చేసే
వాడికి మంచి జరుగుతుంది. ఏమిటో ఏమో ఎవరూ
కూడా ఏమి పట్టించుకోవడం లేదు. ఈ సమాజాన్ని

పురాణాలు, భగవద్గీతలో కేవలం మనకు మంచి చేస్తే మంచే జరుగుతుందని ఉంది. కాని ఇప్పటి సమాజంలో మంచి చేస్తే, చెడు జరుగుతుంది. అలా రివర్స్‌గా జరుగుతుంది. అందుకే పాపాలు చేసినవారే హాయిగా జీవిస్తున్నారు. ఛీ.. ఛీ.. ఈ సమాజం గురించి ఇలా చెప్పాలంటే నాకు కూడా కోపంగా ఉంది. ఇలా ఇంటింటిలో నేను చూస్తున్నాను. అందుకే చెప్తున్నా పెద్దవారు అప్పటి old days మంచివే బాగుండేవి. అప్పటి కాలం మళ్ళీ ఎప్పుడు తిరిగి రావాలని కోరుకుంటున్నాను. కాని అది ఎప్పటికీ జరగదు.

## సాంస్కృతిక అంశాలు :

మా ఊరిలో అప్పుడు నుండి ఇప్పటి వరకు కూడా పండుగలు చేయ్యడంలో ఎలాంటి మార్పు అనేది లేదు. అప్పటి నుండి చేస్తున్న పండుగలు ఇప్పుడు కూడా ప్రచారంలో ఉన్నాయి. అవి, సంక్రాంతి. దసరా, ఉగాది, మరియు దాసంగాలు, ఏరువాక పున్నం.

బ్రాహ్మణుల పూజ. ఇండ్లలో లక్ష్మీవారం. అలాగే శుక్రవారం పూజ కూడా చేస్తుంటారు. పెద్దమ్మ ఇలవేల్పు అయిన శుక్రవారం పూజను మాత్రం చాలా ఘనంగా చేస్తుంటారు. నాకు తెలిసి గురువారం కూడా చేస్తుంటారు.

ఈ విధంగా గుడి పూజలు పండుగ కూడా పండుగలను జరుపుకుంటారు. కానీ అప్పటి నుండి ఇప్పటి వరకు పండుగలు చేయ్యడంలో కొంచెం మార్పు వచ్చిందని చెప్పవచ్చు. ఇంకా మా ఊరిలో సమక్క జాతర కూడా చాలా ఉత్సవంగా జరుపుకుంటారు. ఇది అప్పటి నుండి ఇప్పటి వరకు కూడా జరుపుకుంటున్నారు.

మా గ్రామంలో అయితే పూర్వకాలం నాటి నుండి ఇప్పటి వరకు ఎలాంటి మార్పులు లేవు.

ఇంకా అక్షరాస్యత విషయానికి వస్తే అప్పటిలో ముఖ్యంగా విద్యా అభివృద్ధి ఉండేది కాదు. ఇది కేవలం మా గ్రామంలోనే కాదు. అన్ని గ్రామాలలో ఉండేది ఈ సమస్య. అని చెప్పవచ్చు. ఇంకా చెప్పాలంటే అప్పట్లో 1st to 5th వరకే ఉండేవి కాబట్టి కేవలం చదివే వాళ్ళు 5th వరకే చదివి పై చదువులు చదివేవారు కాదు. కానీ ఇప్పుడు మాత్రం. ఏ మాత్రం



మం చరిత్రలో ఎటువంటి ప్రాముఖ్యం లేదు. మా గ్రామం
అంటే అభివృద్ధి బాగానే జరిగిందని చెప్పవచ్చు
ప్పుడూ అభివృద్ధి వైపుగా ఆసక్తిగా చూస్తున్నారు.
కా మా గ్రామం అభివృద్ధి సమృద్ధిగా జరగా
లని కృషి చేస్తున్నారు.

## తెలంగాణాలో ఉద్యమం పునర్నిర్మాణం :

తెలంగాణా ఉద్యమం మా గ్రామంపై కూడా ప్రభావితం చేసింది. మా గ్రామంలోని యువత తెలంగాణా ఉద్యమ సమయంలో ఎన్నో ఉద్యమాలు చేసినారు. గ్రామంలోని యువత అందరూ కలిసి ఎన్నో ఉపన్యాసాలు ఇచ్చినారు. తెలంగాణ వాళ్ళకి అండ నిలుపుకొని వాళ్ళని అందరిని ధైర్యం చెప్పి ఉంచి వాళ్లందరికీ తెలంగాణా యొక్క ప్రాముఖ్యతను గురించి speeches ఇచ్చి వారందరిని కూడా మంచి దారిలోకి తీసుకపోయారు. ఇంకా రోడ్ల పైన నిరాహారాలు చేస్తూ ర్యాలీలు చేయ్యడం చేసేవారు. ఈ విధంగా మా గ్రామంలో చేసేవారు.

కానీ తెలంగాణా వచ్చిన తర్వాత మా గ్రామంలో చాలా మార్పులు వచ్చాయి. ఒకప్పుడు